# మీ పశువుల్లో బ్రుసెల్లోసిస్ లక్షణాలున్నాయా?


NATIONAL DAIRY DEVELOPMENT BOARD

## ఇప్పుడే జాగ్రత్తపడండి – పశువులను మరియు మనుషులను రక్షించండి!

### పశువుల్లో కనిపించే ముఖ్యమైన లక్షణాలు



6 నెలల తరువాత గర్భస్రావం (అబార్షన్)



ఈనిన తర్వాత గర్భాశయ స్రావాలు బయటకు రాకపోవడం (Retention of Placenta)



మోకాళ్ళ వాపు (హైగ్రోమా)

## ఇది మనుషులకు కూడా వ్యాపిస్తుంది!

### బ్రుసెల్లోసిస్ వ్యాధి వ్యాప్తి మార్గాలు



గర్భాశయ స్రావాలను తాకడం వల్ల



మరిగించని పాలను త్రాగడం ద్వారా

### మనుషుల్లో కనిపించే లక్షణాలు





అస్తవ్యస్తమైన జ్వరం, కీళ్ల/కండరాల నొప్పి, వృషణాల వాపు, అలసట, రాత్రిపూట చెమటలు మొదలైన లక్షణాలు.

## సకాలంలో పరీక్ష చేయించుకుంటే చికిత్స వంద శాతం పనిచేస్తుంది!

- వ్యాధిని తొందరగా గుర్తిస్తే, ప్రత్యేకమైన మందులతో (యాంటీబయోటిక్స్) ఇది పూర్తిగా నయం అవుతుంది. ఆలస్యం చేస్తే చికిత్స కష్టం అవుతుంది.
- జ్వరం, కీళ్ల నొప్పులు, చెమటలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ దగ్గరకు వెళ్లండి

## నివారణే ఒకటే మార్గం!!!

### పశువులలో నివారణ

- 6 నుండి 8 నెలల వయస్సులో ఉన్న ఆడ దూడలకు తప్పనిసరిగా టీకా వేయించండి
- బ్రుసెల్లోసిస్ లక్షణాలున్న పశువులను వేరుగా ఉంచి పరీక్ష చేయించండి.
- వ్యాధిగ్రస్త పశువులు ఉన్న ప్రాంతాన్ని సరిగ్గా శుభ్రపరిచి క్రిమిసంహారక మందులతో శుద్ధి చేయాలి.



### మనుషులలో నివారణ

- పాలను మరిగించి తాగకపోతే బ్రుసెల్లోసిస్ అంటుతుంది — కచ్చితంగా కాచాలి!
- ఈనిన తర్వాత వచ్చే గర్భాశయ స్రావాలను గ్లోవ్స్ లేకుండా తాకితే వ్యాధి పాకుతుంది — గ్లోవ్స్ వేసుకోవాలి.



## మీరు ఇవి చేశారా?

- మీ 6–8 నెలల వయసున్న ఆడ దూడలకు టీకా వేయించారా?
- పశువులకు బ్రుసెల్లోసిస్ పరీక్ష చేయించారా?
- లేకపోతే , వెంటనే మీ దగ్గర ఉన్న పశువైద్యుడిని సంప్రదించండి!

